## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

హైదరాబాద్,యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్యం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి: 10 సంచిక :224 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: శుక్రవారం 14-11-2025 పేజీలు:4 వెల: 2.00

## ఎర్రకోట పేలుడు ఉగ్రచర్యే.. అధికారికంగా ప్రకటించిన కేంద్రం



న్యూఢిల్లీ,దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను కేంద్ర ప్రభుత్వం ఉగ్రచర్యగా అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 10వ తేదీన జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది.బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ సమావేశం అనంతరం ప్రభుత్వం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. “నవంబర్ 10వ తేదీ సాయంత్రం ఎర్రకోట వద్ద కారు పేలుడు రూపంలో దేశ వ్యతిరేక శక్తులు ఘోరమైన ఉగ్రదాడికి పాల్పడ్డాయి. ఉగ్రవాదంపై దాని అన్ని రూపాల్లోనూ జీరో టాలరెన్స్ విధానానికే భారత్ కట్టుబడి ఉందని కేబినెట్ పునరుద్ఘాటిస్తోంది” అని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఇప్పటికే యూఏపీఏ, ఉగ్రవాద నిరోధక చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది.

వెలుగులోకి జైషే కోణం

ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు కీలక ఆధారాలు లభ్యమవుతున్నాయి. అరెస్టయిన డాక్టర్ల ఫోన్లలోని టెలిగ్రామ్ చాట్ల ద్వారా ఈ ఘటన వెనుక జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. పాకిస్థాన్‌లోని జైషే హ్యాండ్లర్లతో వీరు టెలిగ్రామ్ ద్వారా సంప్రదింపులు జరిపినట్లు ప్రాథమిక విశ్లేషణలో తేలిందని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

భయంతోనే పేలుడు జరిగిందా?

ఇది ప్రణాళిక ప్రకారం జరిగిన దాడా? లేక భయంతో చేసిన పేలుడా? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ఫరీదాబాద్‌లో ఓ ఉగ్రవాద మాడ్యూల్‌ను పోలీసులు పట్టుకున్న తర్వాత, భయంతోనే ఉగ్రవాదులు ఈ పేలుడుకు పాల్పడి ఉండవచ్చని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఫరీదాబాద్‌లో అరెస్టయిన వారికి, ఈ కేసులో అనుమానితుడైన డాక్టర్ ఉమర్‌కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఉన్నత విద్యావంతులైన డాక్టర్లు, తీవ్రవాద భావజాలంతో ప్రభావితమైన నెట్‌వర్క్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించారు.

టర్కీ పర్యటన నిర్ధారణ

ఈ క్రమంలోనే, అనుమానితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనాయీ 2022లో టర్కీ వెళ్లినట్లు అధికారులు ధ్రువీకరించారు. అక్కడ తమ హ్యాండ్లర్లతో వీరు సమావేశమై ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా, అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్ మాజీ భర్త డాక్టర్ జాఫర్ హయత్ మీడియాతో మాట్లాడుతూ ఆమె జీవితం ఇలా మలుపు తిరుగుతుందని తాను ఎప్పుడూ ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాన్పూర్‌లోని ఓ ఆస్పత్రిలో కంటి వైద్యుడిగా పనిచేస్తున్న ఆయన, తమకు 2003లో వివాహమైందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. “ఆస్ట్రేలియా లేదా యూరప్ వెళ్దామని షాహీన్ పట్టుబట్టేది, కానీ నేను ఇక్కడే ఉండాలనుకున్నాను. ఓ రోజు ఉన్నట్టుండి ఆమె మమ్మల్ని వదిలి వెళ్లిపోయింది. 2015లో విడాకులు తీసుకున్నాం, ఆ తర్వాత తిరిగి రాలేదు” అని ఆయన వివరించారు.

## తెలుగు రాష్ట్రాలు గజగజ.. తెలంగాణలో పెరుగుతున్న చలి..

హైదరాబాద్,తెలుగు రాష్ట్రాల్లో చలి వణికిస్తోంది. ఈ ఏడాది శీతాకాలం ప్రారంభం నుంచే చలి తీవ్రత ప్రారంభమైంది. గత వారం రోజులుగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి.కొన్ని చోట్ల 12 డిగ్రీల కంటే తక్కువగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయంటే... చలి తీవ్రత ఏ విధంగా ఉందనేది అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణలో..

ఈ సీజన్లో రాష్ట్రంలో తొలి సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నమోదైంది. మంగళవారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్లో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టుగా అధికారులు తెలిపారు. ఈనెలలో సగటున 13నుంచి 17డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పడిపోయాయని తెలిపింది. వచ్చే మూడ్రోజులు ఇదే తరహా వాతావరణం ఉంటుందని వివరించింది. ఆదిలాబాద్, కుమ్రంభీం నల్లగొండ, భద్రాచలం, రామగుండం, నిజామాబాద్, హయత్నగర్, పటాన్చెరు, హైదరాబాద్, మహబూబ్నగర్, ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, కుమ్రంభీం-ఆసిఫాబాద్, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లో చలి ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్లో ఇలా..

రిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలలోపు నమోదవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, నంద్యాల, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17 డిగ్రీల లోపు నమోదవుతున్నాయి. మంగళవారం రాత్రి అత్యల్పంగా అల్లూరి



సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టులో 14.4, డుంబ్రిగుడలో 14.7, పెదబయలులో 15.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 17, 18 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. బంగాళాఖాతంలో 17న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వివిధ మోడళ్లు సూచిస్తున్నాయి. దీని ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండబోదని నిపుణులు అంచనా వేస్తున్నారు.గత నెలలో తుపాను ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొద్ది రోజులు కూడా గడవముందే చలి తీవ్రత ప్రారంభం కావడంతో భిన్న వాతావరణంతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. పలువురు జలుబు, గొంతునొప్పి, దగ్గు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. దగ్గు, జలుబు, జ్వరాలతో ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు.

## పేదల ఆత్మగౌరానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



మంథని:పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రజా ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని నియోజకవర్గంలోని అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫా లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలో నేడు గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు.సోమనపల్లి వద్ద రూ.200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పడితే, ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్నరకం వడ్లకు క్వింటాళ్ల రూ.500 బోనస్ అందించామన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు రూ.20 వేల 681 కోట్ల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి రూ.1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశంపై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అనంతరం రూ. 3కోట్ల 5 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

## అటవీ అధికారులపై గ్రామస్థుల దాడి

నల్లగొండ, నల్గొండ జిల్లా చందంపేట మండలం గువ్వలగుట్ట వద్ద ఫారెస్ట్ అధికారులపై గ్రామస్థులు దాడి చేశారు. అటవీభూములు దున్నుతున్నారనే సమాచారంతో వెళ్లిన వారిపై గ్రామస్థులు దాడికి తెగించారు. గువ్వలగుట్ట వద్ద అటవీశాఖకు చెందిన భూములను గ్రామస్థులు దున్నుకుంటున్నారనే సమాచారంతో అధికారులు సాయంత్రం అక్కడికి వెళ్లారు. పట్టా కాగితాలు చూపించి దున్నుకోవాలని స్పష్టం చేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు.. అటవీ అధికారులు, సిబ్బందిపై రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. గ్రామస్థుల దాడిలో ఆరుగురు అటవీ సిబ్బందికి తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఐదురాష్ట్రాల్లో ఎన్ఐఏ దాడులు.. జాతీయ దర్యాప్తు సంస్థ రాడార్‌లో బంగ్లాదేశీయుడు..!

న్యూఢిల్లీ, జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం ఐదు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. అల్ ఖైదా గుజరాత్ ఉగ్రవాద కుట్రలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల ప్రమేయం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఐదురాష్ట్రాల్లోని దాదాపు పది చోట్ల ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. పశ్చిమ బెంగాల్, త్రిపుర, మేఘాలయ, హర్యానా, గుజరాత్‌లలో అనుమానితులు, వారి సహచరులకు సంబంధించిన స్థలాల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు చేసినట్లుగా ఎన్ఐఏ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ కేసు 2023లో నమోదైంది. నలుగురు బంగ్లాదేశ్ జాతీయులు మొహమ్మద్ సోజిబ్ మియాన్, మున్నా ఖలీద్ అన్సారీ, అజ్రుల్ ఇస్లాం, అబ్దుల్ లతీఫ్ పేర్లు ఇందులో ఉన్నాయి. నిందితులు ఫేక్ ఐడీలను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు.వారికి నిషేధిత అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో సంబంధం కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని అల్-ఖైదా కార్యకర్తలకు నిధులు సేకరించడం, బదిలీ చేసినట్లుగా తేలింది. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. ఎన్ఐఏ నవంబర్ 10, 2023న అహ్మదాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ నిషేధిత ఉగ్రవాద సంస్థలు అల్-ఖైదా, భారత ఉపఖండంలోని అల్-ఖైదా తో




సంబంధాలున్నాయని ఆరోపిస్తూ పుణేకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేసింది. ఏటీఎస్ థానేకు చెందిన ఓ ఉపాధ్యాయుడిని ప్రశ్నించింది. అక్టోబర్ 27న ఏటీఎస్ 37 ఏళ్ల జుబైర్ హంగర్గేకర్‌ను అరెస్టు చేసింది. అతను నిషేధిత సంస్థలతో సంబంధం కలిగి ఉన్నాడని, రాడికలైజేషన్ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని ఆరోపణలున్నాయి. దర్యాప్తులో ఏటీఎస్ అతని పాత్రతో పాటు పాకిస్తానీ కాంటాక్ట్ నంబర్‌ను గుర్తించారు

## మా సాయం అవసరం లేదు, భారతే చూస్కుంటుంది



వాషింగ్టన్, దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతున్న వేళ.. అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది.ముఖ్యంగా భారత భద్రతా దర్యాప్తు సామర్థ్యాన్ని ప్రశంసిస్తూ.. అమెరికా సెనేటర్ మార్కో రూబియో ఎవరూ ఊహించని కామెంట్లు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు తమ సహాయం భారత్‌కు అవసరం లేదని స్పష్టం చేశారు. కెనడాలో బుధవారం జరిగిన జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం మార్కో రూబియో విలేకరులతో మాట్లాడారు. ఎర్రకోట వద్ద పేలుడుపై దర్యాప్తునకు సాయం చేసేందుకు అమెరికా ముందుకు వచ్చినప్పటికీ.. భారత అధికారుల అసాధారణమైన వృత్తి నైపుణ్యం కారణంగా తమ అవసరం వారికి లేదని రూబియో వ్యాఖ్యానించారు.

జీ7లో జైశంకర్, రూబియో భేటీ..

జీ7 సమావేశాల సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, సెనేటర్ మార్కో రూబియో ద్వైపాక్షికంగా భేటీ అయ్యారు. ఈక్రమంలోనే వీరిద్దరూ అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఢిల్లీ పేలుడు అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. రూబియోతో జరిగిన భేటీ గురించి జైశంకర్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు కూడా పెట్టారు. ప్రపంచ సమస్యలపై వారి చర్చలను ప్రస్తావించారు.

అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందన..

అలాగే ఢిల్లీలో జరిగిన ఈ పేలుడు ఘటనపై అమెరికా రాయబార కార్యాలయం కూడా తీవ్ర విచారం వ్యక్తం చేసింది. అమెరికా రాయబారి సెర్గియో గోర్ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. క్షతగాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

దర్యాప్తులో వేగం.. ఉమర్ నబీ మరణం నిర్ధారణ

సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన ఈ భయంకరమైన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోగా.. 25 మంది వరకూ గాయపడ్డారు. ఈ ఘటనతో భద్రతాధికారులు అప్రమత్తమై.. పేలుడుకు కారణమైన వారిని కనుగొనేందుకు విస్తృత దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) 10 మంది అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ దర్యాప్తులో అనేక కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పేలుడుకు డాక్టర్ ఉమర్ నబీయే ప్రధాన సూత్రధారి అని భావిస్తున్నారు. ముఖ్యంగా పేలుడుకు కారణమైన కారులో లభించిన డీఎన్ఏ నమూనాలు ఉమర్ నబీ కుటుంబ సభ్యుల డీఎన్ఏతో సరిపోలడంతో.. పేలుడు సమయంలో అతడు వాహనంలోనే ఉండి ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధారించారు.

## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు..

హైదరాబాద్, తెలంగాణలో చాలా కాలంగా వాయిదా పడుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణపై.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కసరత్తు చేస్తోంది. హైకోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈనెల 24వ తేదీలోపు తన నిర్ణయాన్ని స్పష్టంగా తెలియజేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.తెలంగాణ హైకోర్టు గత వారం ఇచ్చిన ఆదేశాల్లో, ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టమైన ప్రకటన చేయాల్సిందేనని పేర్కొంది. ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్ల వివరాలు, తేదీలపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాలని సూచించింది.కాగా ఈనెల 17న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల శాతం, ఎన్నికల తేదీలపై ప్రధాన చర్చ జరగనుంది. హైకోర్టు డెడ్‌లైన్ దృష్ట్యా ఈ సమావేశం అత్యంత కీలకంగా మారనుంది.ప్రభుత్వం ఇప్పటికే పంచాయతీ రాజ్ శాఖకు స్థానిక సంస్థల ఎన్నికలపై.. సమగ్ర నోట్ సిద్ధం చేయండి అని ఆదేశించింది. ఎన్నికలకు సంబంధించి అవసరమైన లాజిస్టిక్స్, రిజర్వేషన్ల లెక్కలు, పరిపాలనా ఏర్పాట్లు, బడ్జెట్ వ్యయాలు మొదలైన అంశాలపై శాఖ పనిచేస్తోంది.ముఖ్య కార్యదర్శి సానియా సింఘాల్ నేతృత్వంలో పంచాయతీ రాజ్ అధికారులు, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సమక్షంలో సమావేశమై, ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన ప్రతి అంశాన్ని సమీక్షించారు.గత 20 నెలలుగా కేంద్ర ఆర్థిక సంఘం రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు విడుదల చేయాల్సిన నిధులను నిలిపివేసింది. దీనికి కారణం స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం.




కేంద్రం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం, ఎన్నికైన స్థానిక సంస్థలే నిధులను వినియోగించగలవు. ఈ కారణంగా దాదాపు రూ.3,000 కోట్లకు పైగా నిధులు ప్రస్తుతం విడుదల కాకుండా నిలిచిపోయాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు పెద్ద ఆటంకంగా మారింది. ఈ నేపథ్యంతో ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించి, ఆ నిధులను తిరిగి పొందే దిశగా అడుగులు వేస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలనే నిర్ణయానికి రాబోతోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు హైకోర్టు ఒత్తిడి, మరోవైపు కేంద్ర నిధుల నిలిపివేత కారణంగా ఎన్నికల నిర్వహణకు సానుకూల వాతావరణం ఏర్పడింది. కేబినెట్ నిర్ణయం తరువాత, వచ్చే నెలలోనే షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సూచనలు ఉన్నాయి.

## అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇవ్వండి.. తరువాత తిరిగి వెళ్లిపోండి



వాషింగ్టన్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి హెచ్-1బీ వీసా అంశం తరచుగా చర్చకు వస్తోంది.తాజాగా ఈ వీసావిధానంపై అమెరికా ఆర్థికశాఖమంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయన ప్రకారం,అమెరికన్లకు శిక్షణ ఇవ్వడం కోసం తాత్కాలికంగా హెచ్-1బీ ఉద్యోగాలను ఇస్తున్నామని తెలిపారు.అమెరికన్లకు నైపుణ్యం నేర్పండి,ఆపై విదేశీయులు తిరిగి తమ దేశాలకు వెళ్లిపోవచ్చు.చివరికి అన్ని ఉద్యోగాలను అమెరికన్లే చేపడతారు”అనే విధానమే ట్రంప్ ప్రభుత్వ కొత్త దృష్టికోణమని ఆయన పేర్కొన్నారు.“విదేశీ కార్మికులపై దీర్ఘకాలంగా ఆధారపడకుండా,అధిక నైపుణ్యం ఉన్న ఉద్యోగాలను అమెరికన్లు పొందేలా వారికి శిక్షణ ఇవ్వడం మా లక్ష్యం.అందుకోసం తాత్కాలికంగా నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులను అమెరికాకు తీసుకురావడం ఈ కొత్త విధానం సారాంశం”అని వివరించారు.

## పనులను పర్యవేక్షించిన మంత్రులు

ములుగు,మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఆచార్య కొలకలూరి ఇనాక్ కి గురజాడ పురస్కారం

విజయనగరం, ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ కి ఈ సంవత్సర గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్నామని గురజాడ సాంస్కృతిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్ తెలిపారు. బుధవారం ఉదయం గురుజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ చేతుల మీదుగా పురస్కారం అందచేస్తామని అన్నారు. మహాకవి గురజాడకు సమున్నత రీతిలో నివాళులు అర్పిద్దామనే సదుద్దేశం తో 2000 సంవత్సరంలో ప్రారంభించిన గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతి సంవత్సరం నవంబరు 30 వ తేదిన గురజాడ సాహితి చైతన్యోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులను గురజాడ విశిష్ట పురస్కారం తో గౌరవించుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ పురస్కారం తో జే వి సోమయాయులు, గొల్లపూడి మారుతి రావు, డా సి. నారాయణ రెడ్డి, కే. విశ్వనాద్, గుమ్మడి, షావుకార్ జానకి, మ్లలెమాల, అంజలి దేవి, రావి కొండల రావు, వంశి, భరణి, చాట్ల, మొదలి నాగభూషణ శర్మ, సుద్దాల, డా.. యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, శ్రీ గరికపాటి నరశింహారావు రావు, పద్మ విభూషణ్, డా ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ క్రిష్, గేయ రచయిత శ్రీ రామజోగయ్య శాస్త్రి , చాగంటి కోటేశ్వరరావు, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్, 28 నంది బహుమతుల గ్రహీత రంగస్థల నటులు మీగడ రామలింగ స్వామి గార్లను సత్కరించుకున్నామన్నారు. ఈ సంవత్సరం గురజాడ విశిష్ట పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కి అందజేస్తున్నామని ప్రకటించారు. నవంబరు 30 న జరిగే ఉత్సవం లో తెలుగు సాహిత్య రంగంలో వర్ధమాన కవులను గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారం తో గౌరవించడం జరుగుతుంది. ఇందుకు గాను జాతీయ స్థాయి లో కవితలను ఆహ్వానించి అందులో 5గురిని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందజేస్తామని వివరించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ గురించి తెలిపారు. వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, ఆంధ్ర సాహిత్య అకాడమి అధ్యక్షులు గా వివిధ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్ లను ఎంపిక చేసే యుజిసి కమిటి సభ్యులు గా, 11 యూనివర్సిటీలకు బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ గా, ఎన్నో యూనివర్సిటీ లకు సెనేట్ సభ్యునిగా, డీమ్డ్ విశ్వ యూనివర్సిటీ లను పరిశీలించే కమిటి చైర్మన్ గా విద్యారంగం లో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వహించారు. పద్మశ్రీ , కళా ప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ, భాషా విశిష్ట, కళా రత్న వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గౌరవ గుర్తింపులు, సాహిత్య అకాడమి మూర్తి దేవి, డా.వైఎస్ఆర్ లైఫ్ టైం పురస్కారం, అజో విభో పురస్కారం, ప్రపంచ తెలుగు మహాసభల లో 5 సార్లు సాహితి పురస్కారాలు, బోమిడాల ఫౌండేషన్ వారి సువర్ణ కంకణం ధారణం, వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో 100 కు పైగా సత్కారాలు, పురస్కారాలు స్వీకరించారు.

## చతికిలపడ్డ కారు పార్టీ..

హైదరాబాద్,ఎంతటి తోపు ఆటగాడికైనా.. మానసికంగా బలహీనంగా ఉన్నప్పుడు మైదానంలో తన ఆటను ప్రదర్శించే విషయంలో ఫెయిల్ అవుతాడు. తాజాగా ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అలాంటి అనుభవమే కారు పార్టీకి ఎదురైందన్న మాట బలంగా వినిపిస్తోంది. పోల్ మేనేజ్ మెంట్ లో తోపు పార్టీగా.. దాన్ని ఢీ కొనే సత్తా మరే పార్టీకి లేదన్నట్లుగా చెప్పే బీఆర్ఎస్ కే కొత్త పాఠాలు నేర్పేలా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సాగిందన్న మాట వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఉప ఎన్నికల్లో తన సత్తా చాటిన అప్పటి టీఆర్ఎస్.. ఇప్పటి బీఆర్ఎస్ కు భిన్నంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోల్ మేనేజ్ మెంట్ సాగిందని చెప్పాలి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గత ఎన్నికల వరకు అంటే.. పదేళ్ల (2014-2023) కాలంలో చాలానే ఉప ఎన్నికల్ని తెలంగాణ రాష్ట్రం చూసింది. అందులో ఒకట్రెండు మినహాయిస్తే.. మిగిలిన అన్ని సందర్భాల్లోనూ బీఆర్ఎస్ కు తిరుగులేని పరిస్థితి. ఎన్నిక ఏదైనా.. పోల్ మేనేజ్ మెంట్ విషయంలో పక్కా ప్లాన్ తో మొదలు పెట్టి.. ఫలితం తమకు అనుకూలంగా వచ్చే వరకు విడిచిపెట్టని మొండితనం గులాబీ పార్టీలో కనిపించేది.అందుకు భిన్నంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరిగినట్లుగా చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ కు ముఖ్యమంత్రి రేవంత్ తన బాధ్యతగా తీసుకోగా.. బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ వ్యక్తిగత పూచీ తీసుకున్నారు. దీంతో.. ఈ ఊపపోరుకు ఎక్కడ లేని ప్రాధాన్యత లభించింది. దీనికి తోడు ఈ ఉప ఎన్నిక ఫలితం రేవంత్ రెండేళ్ల ప్రభుత్వ పాలనకు రిఫరెండమ్ గా పేర్కొనటంతో అధికార పక్షం మరింత అలెర్టు అయ్యింది.ఉప పోరు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి పోలింగ్ కు మూడు రోజుల ముందు వరకు విపరీతమైన ఆత్మవిశ్వాసంతో ఉన్న కారు పార్టీ.. తీరా కీలకమైన పోలింగ్ కు ముందు మూడు రోజుల నుంచి ఆత్మవిశ్వాసం లోపించినట్లుగా చెప్పాలి. దీనికి కారణం కాంగ్రెస్ అధినాయకత్వం చేసిన మైండ్ గేమ్ కూడా కారణంగా చెప్పాలి.

# అసోంలో బహిష్కరణల పర్వం

న్యూఢిల్లీ,భారత రాజ్యాంగం అందరికీ సమానత్వ హక్కు, గౌరవంగా జీవించే హక్కు, నివాస హక్కుకు హామీ ఇస్తుంది. పునరావాసం కల్పించకుండా ఎవరినైనా ఎక్కడి నుంచైనా తొలగించడం జాతీయ పునరావాస మార్గదర్శకాలకు, అటవీ చట్టం 2006 కు విరుద్ధం. అడవిపై ఆధారపడిన వర్గాలకు, భూమిలేనివారికి రక్షణ కల్పించాలని చట్టం ఆదేశించింది. స్థానభ్రంశం జరిగినప్పుడు ప్రభుత్వం మానవీయ పునరావాసం కల్పించాలని సుప్రీం కోర్టు పదేపదే పేర్కొంది. బిశ్వశర్మ ప్రభుత్వం అడ్డూఆపూ లేకుండా చేపట్టిన తొలగింపులు అన్ని ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నాయని పౌరస్వేచ్ఛా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు ఓటర్లను మోసగిం చేందుకే ప్రభుత్వం తొలగింపులను ఓ రాజకీయ సాధనంగా ఉపయోగిస్తోందని ప్రతిపక్ష పార్టీలు, గిరిజన సంస్థలు, మైనారిటీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం భూ విధానాలను పారదర్శకంగా నిర్వహించాలని, ఏదైనా తొలగింపు నిర్వహించే ముందు, బాధితులకు పునరావాసం కల్పించాలని అనేక విద్యార్థి సంఘాలు, డిమాండ్ చేస్తున్నారు. కానీ, ఈ విజ్ఞప్తులను పట్టించుకునే నాథుడే లేడు.అసోంలో బహిష్కరణల పర్వం మళ్లీ మొదలైందని తాజాగా 'ది హిందూ' పేర్కొంది. ఈ తొలగింపు తర్వాత మళ్లీ అసోంలో భూమి, గుర్తింపుపై తాజాగా ఉద్రిక్తతలు తలెత్తాయి. 580 కుటుంబాలు, ముఖ్యంగా బెంగాలీ మాట్లాడే ముస్లింలను హిమంత బిశ్వశర్మ సర్కార్ నిర్దిష్ట భూముల నుంచి తొలగించింది. అసోం ప్రభుత్వం, ప్రభుత్వ, అటవీ, పశువులను మేపుకునే భూములనుంచి ఆక్రమణదారుల ముద్రవేస్తూ, వారినుంచి భూమి తిరిగి పొందేందుకు తొలగింపులకు పూనుకుంది. ఇలా నిరాశ్రయులైనవారిలో ఎక్కువ మంది భూమిలేని వారు, పేద, అణగారిన వర్గాలవారేనని కమ్యూనిటీ ప్రతినిధులు, పౌరసమాజ సంస్థలు హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. నిజానికి వీరంతా బ్రహ్మపుత్ర నది వల్ల కోతకు గురైన ప్రాంతాల నుంచి వచ్చి, దశాబ్దాలుగా ఈ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు. సెప్టెంబర్ 19న సింగపూర్‌లో ప్రసిద్ధ గాయకుడు జుబీన్ గార్గ్ అనుమానాస్పద మృతిపై రాష్ట్రంలో తలెత్తిన తీవ్ర ప్రజా ఆగ్రహావేశాలు ఈ కేసులో పారదర్శకత, జవాబుదారీతనం కోరుతూ నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో జనందృష్టి మరల్చేందుకే తాజాగా ఈ తొలగింపు కార్యక్రమం చేపట్టారు.కొంతమంది మియా ముస్లింలు నిరసన తెలిపినా, బహిష్కరణ కార్యక్రమం కొనసాగుతుందని సిఎం బిశ్వశర్మ ప్రకటించారు. భూమి సమస్యను మతపరమైన గుర్తింపుతో ముడిపెట్టడంతో ముస్లిం లు, ముఖ్యంగా బెంగాలీ మాట్లాడే ముస్లింలను టార్గెట్ చేస్తున్నారనే ఆందోళనలను ఈ మధ్య ఇటువంటి వ్యాఖ్య లు మరింత పెంచాయి.

భూమిలేకపోవడం, స్థానభ్రంశం.. అంతులేని చరిత్ర

అసోం భూ సమస్య, ఈ ప్రాంత భౌగోళిక స్వరూపంతో ముడిపడి ఉంది. బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల వల్ల ఏటా దాదాపు 8,000 హెక్టార భూమి కోతకు గురవుతోందని జలవనరుల శాఖ గణాంకాలు చెబుతున్నాయి. కోత కారణంగా ఏటా దాదాపు 2.5 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులవుతున్నారని, నదీగట్ల వెంబడి నివసించే దాదాపు 90 కుటుంబాలు ఇళ్లు కోల్పోతున్నాయని నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ అధ్యయనం చెబుతోంది. ఈ కుటుంబాలు తరచు నదిలో లంక (చార్) గ్రామం నుంచి మరో లంకకు లేదా అందుబాటులో ఉన్న ప్రభుత్వ బీడు భూమికి మారుతూ ఉంటాయి. ఈ కమ్యూనిటీలు ఈ మధ్య వలస వచ్చినవి కావు. వారిలో చాలా మంది ఓటర్ గుర్తింపు కార్డులు, దశాబ్దాలుగా జారీ అయిన భూమి రసీదులు, ఆధార్ కార్డులు కలవారే. అంతేకాదు నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సి) ప్రక్రియలో సమర్పించిన పౌరసత్వం డాక్యుమెంట్లు ఉన్నాయి. ఎన్ఆర్‌సి ప్రక్రియ దాదాపు 19 లక్షల మందిని దేశం లేని స్థితిలో ఉంచింది. ఫలితంగా, పునరావాసం లేకుండా తొలగింపు,



డాక్యుమెంటేషన్, పౌరసత్వ ధ్రువీకరణ సవాళ్లతో ఇప్పటికే క్లిష్టంగా ఉన్న మానవతా సమస్యను మరింత తీవ్రం చేస్తున్నది.

తొలగింపు అనేది రాష్ట్రప్రభుత్వ విధానం..

2021 నుంచి భూములనుంచి తొలగింపులు హెచ్చాయి. అసోం అసెంబ్లీలో పేర్కొన్న డేటా ప్రకారం 5,400 హెక్టార్ల భూమి నుంచి జనాలను ఖాళీ చేయించారు. దీంతో 5,000 కన్నా ఎక్కువ కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. 2021లో సిపాజార్ లోని ధల్పూర్ లో దాదాపు 800 కుటుంబాలను ఖాళీ చేయించారు. దీంతో హింసాత్మక ఘర్షణలు చెలరేగి ఒక మైనర్‌తో సహా ఇద్దరు పౌరులు చనిపోయారు. తొలగింపు నోటీసులు, ఇతర వ్యవహారాలు బెంగాలీ మాట్లాడే ముస్లిం లనే టార్గెట్ చేస్తున్నాయని మానవ హక్కుల పరిశీలకులు వాదిస్తున్నారు. అసోంలో మియా ముస్లిం అనే పదం వాడుకలో ఉన్నా, మొత్తం ముస్లిం సమాజాన్ని బయటి వ్యక్తులుగా చిత్రీకరించేందుకు సాంస్కృతిక, రాజకీయ గుర్తుగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారు.

భూమి హక్కులు సామూహికీకరణ

జుబీన్ గార్గ్ వంటి సాంస్కృతిక దిగ్గజానికి న్యాయం చేయాలని కోరినవారిలో ఎవరు పాల్గొన్నారనే సామూహిక చర్యకు దిగితే రాజకీయ ప్రకటనలు, నిరసనలు లేదా అసమ్మతిని ఓ నిర్దిష్ట మతానికి ముడిపెట్టినప్పుడు, ప్రజాస్వామ్యం కూడా మతపరంగా మారిపోతుంది. ఇది ప్రభుత్వ ఏజెన్సీలపై నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తుంది. భూముల నుంచి వెళ్లగొట్టబడిన వారిలో చాలా మంది పేదరికంతో బాధపడుతున్నారు. ఆరోగ్య సంరక్షణ లేదు, కనెక్టివిటీ బొత్తిగా లేదు. విద్యా మౌలిక సదుపాయాలు లేని చార్ (లంక) ప్రాంతాలలో నివసిస్తున్నారు. దాదాపు 70 శాతం చార్ నిర్వాసితులు భూమిలేని వ్యవసాయ కూలీలే అని అసోం గ్రామీణ, మౌలిక సదుపాయాలు, వ్యవసాయ సేవల సంస్థ 2020లో నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ కమ్యూనిటీలు కూరగాయలు, జనపనార సాగు చేసుకుంటూ జీవిస్తున్నాయి. అయినా వారి ఉనికి ప్రమాదకరంగా రాజకీయంగా బలహీనంగా ఉంది.

చట్టపరమైన, రాజ్యాంగపరమైన పరిణామాలు

భారత రాజ్యాంగం అందరికీ సమానత్వ హక్కు, గౌరవంగా జీవించే హక్కు, నివాస హక్కుకు హామీ ఇస్తుంది. పునరావాసం కల్పించకుండా ఎవరినైనా ఎక్కడి నుంచైనా తొలగించడం జాతీయ పునరావాస మార్గదర్శకాలకు, అటవీ చట్టం 2006 కు విరుద్ధం. అడవిపై ఆధారపడిన వర్గాలకు, భూమిలేనివారికి రక్షణ కల్పించాలని చట్టం ఆదేశించింది. స్థానభ్రంశం జరిగినప్పుడు ప్రభుత్వం మానవీయ పునరావాసం కల్పించాలని సుప్రీం కోర్టు పదేపదే పేర్కొంది. బిశ్వశర్మ ప్రభుత్వం అడ్డూఆపూ లేకుండా చేపట్టిన తొలగింపులు అన్ని ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నాయని పౌరస్వేచ్ఛా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !



న్యూఢిల్లీ,ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చి పోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్థంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ధి చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

## ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు

వేములవాడ,ఆలయ విస్తరణ పనులు కొనసాగుతుండడంతో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం లో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. ఆలయ అధికారులు ముందస్తు ప్రకటన లేకుండా దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట స్వామివారి దర్శనం కోసం బుధవారం తెల్లవారుజామున భక్తులు నిరీక్షించారు. ఆలయ ప్రధాన గేటుకు కూడా అధికారులు తాళం వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన గేటు నుంచి ఆలయం లోపలికి వెళ్లకుండా అడ్డంగా రేకులు ఏర్పాటు చేశారు అధికారులు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే, రాజన్న ఆలయం ఎదుట ప్రచార రథంపై స్వామివారి దర్శనం కల్పించారు. ఎల్ఈడీ తెరపై స్వామివారి దర్శనం భక్తులకు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇప్పటికే భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నారు రాజరాజేశ్వరస్వామి స్వామి ఆలయ అధికారులు. ఎంతో దూరం నుంచి వచ్చి స్వామివారికి మొక్కు చెల్లిందమని వస్తే ఆలయ అధికారులు ఇలా చేయడం భావ్యం కాదని భక్తులు మండిపడుతున్నారు. ఇంత చలిలోనూ స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నామని.. అయినా అధికారులు కనికరించడం లేదని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దొంగతనం చేస్తూ పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

సూర్యాపేట, ఏపీకి చెందిన ఓ యువకుడు ఈజీ మనీ కోసం తెలంగాణలో చోరీలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే నిందితుడు పోటీ పరీక్షలు రాసినా.. ఉద్యోగం రాకపోవడంతో.. జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లాలోని వేపల సింగారంలో చోరీ చేసి పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని పీఎస్ కు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. కాంపీటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయినప్పటికి ఉద్యోగం రాలేదు. దీంతో జల్సాలు, ఈజీ మనీ కోసం చోరీలు చేస్తున్నాడు. అయితే దొంగతనం చేసిన సొమ్ముతో బెట్టింగ్ ఆడి.. డబ్బులు పోగొట్టుకునే వాడు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో దొంగతనానికి పాల్పడ్డాడు. గ్రామంలోని ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన మల్లికార్జున్ రెడ్డి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళుతుండగా.. అక్కడే వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లను టా÷-గ్గ÷ట్ చేసి నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడి నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2,85,000 నగదు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

## అడ్వైజరీ జారీ చేసిన కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ..!

న్యూఢిల్లీ, దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కాలుష్యం కోరల్లో చిక్కుకున్నది. దీపావళి నుంచి వాయు కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు విపరీతంగా పెరిగాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. పిల్లలు, గర్భిణులు, వృద్ధులకు వాయు కాలుష్యంతో ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. వాయు కాలుష్యం అధికంగా ఉన్న ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చెస్ట్ క్లినిక్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఉత్తరభారతంలోని అన్ని రాష్ట్రాలకు దాదాపు 33 పేజీలతో కూడిన మార్గదర్శకాలు జారీ చేసింది. ఇందులో ఆరోగ్య వ్యవస్థను అప్రమత్తం చేస్తూ.. కాలుష్యంతో శ్వాసకోశ, గుండెజబ్బులు పెరుగుతున్నాయని చెప్పింది. అందువల్ల ఆసుపత్రులను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని చెప్పింది. వాయు నాణ్యత క్షీణిస్తుందని.. ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన సవాల్‌గా మారిందని ఆరోగ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూసేందుకు అందరూ కలిసి పని చేయాలన్నారు. ఛాతీ క్లినిక్‌లో కాలుష్యంతో ప్రభావితమైన రోగులను ఎలా నివేదించాలి? సమస్యలను ఎలా నిర్వహించాలి? అన్నదానిపై ఆరోగ్యమంత్రిత్వశాఖ మార్గదర్శకాల్లో స్పెషల్‌గా ఫార్మాట్‌ను ఇచ్చింది. ప్రతిరోజూ ఆసుపత్రుల నుంచి జిల్లాలకు.. అక్కడి నుంచి ఢిల్లీకి పంపడం తప్పనిసరని పేర్కొంది. ఈ సందర్భంగా నిర్మాణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లోని విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించాలని ఆదేశించింది. 5వ తరగతి వరకు ఆన్‌లైన్‌లోనే జరగాలని చెప్పింది. నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము లేవకుండా నీరు చల్లడం, కవర్లతో కప్పివేయడం, కార్మికులకు కిట్లు, మాస్క్‌లు అందించాలని కేంద్రం ఆదేశించింది. నిర్మాణరంగంలోని కార్మికులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించడంతో పాటు శిక్షణ ఇవ్వాలని చెప్పింది. అదే సమయంలో రాష్ట్రాలు, జిల్లాల టాస్క్‌ఫోర్స్‌లను యాక్టివ్ చేయాలని చెప్పింది. పర్యావరణ, రవాణా, పట్టణాభివృద్ధి, మహిళాశిశు అభివృద్ధి, కార్మికశాఖలతో సమన్వయం చేయాలని కేంద్ర కార్యదర్శి లేఖనలో పేర్కొన్నారు. అలాగే, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇప్పటికే అమలు చేయడిన గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ ని ఖచ్చితత్వంతో అమలు చేయాలని చెప్పింది. వాయు కాలుష్యం శ్వాసకోశ వ్యాధులకు మాత్రమే కాకుండా గుండె, మెదడు, నాడీ వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా మంత్రిత్వశాఖ పలు సూచనలు చేసింది. కాలుష్యం నేపథ్యంలో ఉదయం, సాయంత్రం వేళ్లలో బయటకు వెళ్లడం, రన్నింగ్ చేయడం, వాకింగ్ తదితర శారీరక వ్యాయామాలు మానుకోవాలని చూపింది. అలాగే, ఉదయం, సాయంత్రం వేళల్లో ఇండ్ల కిటికీలు, తలుపులు మూసివేయాలని.. తెరవకూడదని సూచించింది.

### ఆత్మాహుతి దాడిలో మరో కారు

న్యూఢిల్లీ,ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్టు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం

# బీహార్ జారితే రాహుల్ జాతకం ?



న్యూఢిల్లీ,బీహార్ ఎన్నికల మీద కోటానుకోట్ల ఆశలు పెట్టుకున్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ. గాంధీల వంశంలో అయిదవ తరానికి చెందిన రాహుల్ గాంధీకి వారసత్వం అయితే దక్కింది కానీ అందలం మాత్రం అందనంత దూరంలోనే ఉంది. ప్రధాని పదవి అంటే వారి ఇంట్లోనే ఉండేది, కానీ ఇపుడు రెండు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఉన్నా రాహుల్ గాంధీ కనీసం అధికారానికి చేరువగా కూడా వెళ్లలేకపోయారు. 2014 నుంచి ఆయన మోడీని బీజేపీని ఢీ కొడుతూనే ఉన్నారు. యూపీయే వన్ యూపీయే టూ పాలనలో యాంటీ ఇంకెంబెన్సీ వల్ల 2014 ఎన్నికలు దెబ్బ తీశాయని భావించినా 2019లో పరాజయం ఆయనకు చేదు అనుభవం. దానికి ప్రతిఫలంగా తన కాంగ్రెస్ అధ్యక్ష పదవిని వదిలేసుకున్నారు. 2024లో ఇండియా కూటమి కట్టి బీజేపీని సవాల్ చేసినా ఫలితం మాత్రం ఏమీ లేకపోయింది.

బీహార్ నుంచే అంతా :

అయితే కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి మూడవసారి వచ్చిన తరువాత హర్యానా మహారాష్ట్ర ఢిల్లీలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అయితే ఈ మూడూ కూడా బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. దాంతో ఇండియా కూటమి మరింత ఇబ్బందుల్లో పడిపోయింది. ఇక బీహార్ అన్నది ఇండియా కూటమికి ప్రత్యేకించి రాహుల్ గాంధీకి ఇపుడు ఒక కీలక స్థావరంగా మారింది. అందుకోసమే అసెంబ్లీ ఎన్నికలకు చాలా ముందు నుంచే రాహుల్ గాంధీ అక్కడ తన హవా చూపించడం ప్రారంభించారు. ఓటర్ అధికార్ యాత్ర అంటూ ఆయన చేసిన కార్యక్రమాలు కానీ ప్రెస్ మీట్లు పెట్టి ఓట్ల చోరీ అని ఈసీ మీదనే విమర్శలు చేయడం కానీ మోడీ మీద డైరెక్ట్ గా హాట్ కామెంట్స్ చేస్తూ టార్గెట్ చేయడం ఇవన్నీ కూడా బీహార్ ఎన్నికల కోసమే అని భావిస్తున్నారు. బీహార్ లో కచ్చితంగా మహా ఘట్ బంధన్ గెలుస్తుందని దాంతో ఇండియా కూటమి దశ మారుతుందని రాహుల్ అండ్ కో గట్టిగా భావిస్తోంది.

ఎగ్జిట్ పోల్స్ సర్వేలు :

ఈ నేపధ్యంలో ఎగ్జిట్ పోల్ సర్వేలు బీహార్ మీద వెలువడ్డాయి. అవన్నీ కూడా ఏకపక్షంగా ఎన్డీయేకు పట్టం కట్టాయి. సీట్లు అటూ ఇటూ చెప్పినా మరోసారి ఎన్డీయే గెలిచి తీరుతుందని కుండ బద్దలు కొట్టాయి. ఏ ఒక్క ఎగ్జిట్ పోల్ కూడా మహా ఘట్ బంధన్ గెలుస్తుందని చెప్పకపోవడం ఇండియా కూటమినే కాదు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరచైంది. ప్రీ పోల్స్ సర్వేలు చూస్తే మహా ఘట్ బంధన్ కి కొంత ఎడ్జ్ ఉంటుందని చెప్పుకొచ్చాయి. కానీ రెండు విడతల పోలింగ్ తరువాత సీన్ మొత్తం మారిందని ఈ ఎగ్జిట్ పోల్స్ సర్వేలు మొత్తం రివర్స్ లో చెబుతున్నాయి. దాంతో ఇండియా కూటమిలో దీని మీదనే చర్చ సాగుతోంది.

నమ్మమంటూనే :

ఎగ్జిట్ పోల్ సర్వేలను మేము నమ్మకం ఎగ్జాక్ట్ పోల్స్ లో విజయం మహా ఘట్ బంధన్ దే అని కాంగ్రెస్ ఆర్జేడీ నేతలు అంటున్నారు. అయితే ఎగ్జాక్ట్ పోల్ రిజల్ట్ రావడానికి కూడా ఒకే ఒక్క రోజు మధ్యలో ఉంది. ఈ నెల 14న ఉదయం ఎనిమిది గంటల నుంచి ఫలితాలు రావడం మొదలవుతాయి. పది గంటలకల్లా ట్రెండ్ అన్నది తెలిసిపోతుంది. మరి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలే అసలు ఫలితాలు కూడా ప్రతిబింబిస్తే అపుడు ఏమిటి అన్న సంగతి కూడా ప్రశ్నగా ఉంది. చాలా సందర్భాలలో ఎగ్జిట్ పోల్స్ సర్వే ఫలితాలే అసలు ఫలితాలుగా వచ్చాయి. కొన్ని సార్లు మాత్రమే తప్పు అయ్యాయి.

ఓటమి చెందింతే కనుక :

బీహార్ లో ఎన్డీయే మరోసారి గెలిచి మహా ఘట్ బంధన్ ఓటమి పాలు అయితే ఆర్జేడీకి ఎంత వరకూ నష్టం ఉంటుందో తెలియదు కానీ రాహుల్ గాంధీకి మాత్రం అది ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది అని అంటున్నారు. ఇప్పటికే రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదన్న ఆవేదన ఉంది. ఇండియా కూటమిలో పెద్దన్నగా ఉన్న కాంగ్రెస్ కి దాని అగ్ర నేతగా రాహుల్ కి ఈ ఫలితాలు చాలా ముఖ్యం.ఒకవేళ రివర్స్ అయితే మాత్రం ఇండియా కూటమిలో సైతం నాయకత్వంలో మార్పులు చాలా జరుగుతాయని అంటున్నాయి.ఏది ఏమైనా రాహుల్ గాంధీ ఇజ్జత్ మే సవాల్ అన్నట్లుగా బీహార్ ఎన్నికల్లో పోరాడారు. మరి ఫలితాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది.

# ‘ఆళ్ల’కు అలా షాక్ ఇచ్చిన జగన్

అమరావతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు భయం వెంటాడుతోంది. కేసులతోపాటు అరెస్టులు జరుగుతుండడంతో దూకుడు కలిగిన నేతలు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. కనీసం మీడియా ముందుకు వచ్చి మాట్లాడేందుకు కూడా భయపడిపోతున్నారు. వైసీపీ హయాంలో రాజకీయ ప్రత్యర్థులను వెంటాడి.. ఒక ఆట ఆడేసుకున్న నేతలు సైతం ఇప్పుడు కనిపించకుండా పోతున్నారు. అటువంటి వారిలో మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఒకరు. వైసీపీ కీలక నేత, ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి. ఈ ఇద్దరు సోదరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలా యాక్టివ్ గా పని చేసేవారు. అయితే తమను జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా వాడుకున్నారే తప్ప.. తమకు ఎటువంటి ప్రయోజనాలు కల్పించలేదన్న ఆందోళన, ఆవేదన ఆ ఇద్దరు నేతల్లో ఉన్నట్లు తెలుస్తోంది. మొన్న ఆ మధ్యన అయోధ్య రామిరెడ్డి పార్టీ మారుతారని కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాత్రం ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. అరెస్టుల భయంతోనే ఆయన దూరంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

పార్టీ ఆవిర్భావం నుంచి..

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తూ వస్తున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. అందుకే జగన్మోహన్ రెడ్డి 2014లో పిలిచి మంగళగిరి టిక్కెట్ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచారు కూడా. అయితే మంగళగిరి ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేసింది చంద్రబాబు ప్రభుత్వం. కానీ ఆ సమయంలో మంగళగిరి ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి చాలా దూకుడుగా వ్యవహరించారు. అప్పటి చంద్రబాబుపై కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసేవారు. పెద్ద ఎత్తున కేసులు వేసేవారు. 2019 వరకు అదే దూకుడు కనబరిచారు. 2019లో రెండోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు రామకృష్ణారెడ్డి. జగన్ పిలిచి మంత్రి పదవి ఇస్తారని భావించారు. కానీ జగన్ మాత్రం పట్టించుకోలేదు.

గత ఎన్నికల్లో నో ఛాన్స్..



దాదాపు పది సంవత్సరాలు పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తే.. 2024 ఎన్నికలకు ముందు టిక్కెట్ లేదని తేల్చేశారు జగన్మోహన్ రెడ్డి. మంగళగిరి టిక్కెట్ దక్కకపోయేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు రామకృష్ణారెడ్డి. వెంటనే షర్మిల పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కానీ అక్కడ ఎన్నో రోజులు ఉండలేకపోయారు. తిరిగి జగన్ గూటికి వచ్చేసారు. అయితే ఆ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో ఫుల్ సైలెంట్ అయ్యారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. అయితే చంద్రబాబుతో పాటు టిడిపి నేతలపై కేసుల విషయంలో ముందుండే వారు రామకృష్ణారెడ్డి. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడం, కేంద్రంలో ఎన్డీఏ కీలక భాగస్వామి కావడంతో తన అరెస్ట్ ఉంటుందని అనుమానిస్తున్నారు. అందుకే అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.

సత్తెనపల్లి కోసం పట్టు..

మరోవైపు జగన్మోహన్ రెడ్డి సైతం ఆళ్ల రామకృష్ణారెడ్డిని మోసం చేసినట్లు ప్రచారం నడుస్తోంది. మంగళగిరి నుంచి తప్పించిన రామకృష్ణారెడ్డి తనకు సత్తెనపల్లి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే సత్తెనపల్లి టిక్కెట్ విషయంలో మాజీమంత్రి అంబటి రాంబాబుకు హామీ ఇచ్చారు జగన్. ఆ హామీ తప్పితే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని తెలుసు. అందుకే ఆళ్ల రామకృష్ణారెడ్డికి నో చెప్పినట్లు సమాచారం. అందుకే ఇక రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకునేందుకు ఆల రామకృష్ణారెడ్డి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం



అన్నమయ్య, తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ూఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బహిరంగంగా వాళ్లిద్దరికీ క్షమాపణ చెప్పిన ప్రవీణ్ ప్రకాశ్

అమరావతి,ఏపీ కేడర్‌కు చెందిన వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ప్రవీణ్ ప్రకాష్ తాజాగా ఇన్ స్టా గ్రామ్‌లో ఓ పోస్టు చేశారు. దీనికి ఆయన పెట్టిన టైటిల్ పబ్లిక్ అపాలజీ(బహిరంగ క్షమాపణ). ఈ సందర్భంగా ఆయన మాజీ ఐపీఎస్ ఏబీవీ వెంకటేశ్వరరావు, మాజీఐఏఎస్ జాస్తి కృష్ణ కిషోర్‌లకు క్షమాపణలు చెప్పారు. వైసీపీ హయాంలో వారిని వేధించారన్న వాదన ఉంది. అంతేకాదు.. ఉద్దేశ పూర్వకంగా వారిపై కేసులు పెట్టారన్న చర్చ సాగింది. దీనివెనుక ప్రవీణ్ ప్రకాష్ సిఫారసులు ఉన్నాయనే వాదన కూడా ఉంది.ఈ నేపథ్యంలో తాజాగా వారికి ప్రవీణ్ ప్రకాష్ క్షమాపణలు చెప్పారు. తొలుత ఆయన తన కెరీర్‌ను ప్రస్తావించారు. 30 ఏళ్లపాటు ఏపీలో పనిచేశానని.. విజయవాడ, గుంటూరు మునిసిపల్ కమిషనర్‌గా పనిచేసినప్పుడు తనకు భారీ ఇమేజ్ వచ్చిందన్నారు. కానీ, తర్వాత.. తనపై ట్రోల్స్‌పెరిగాయని.. ఇదే తనను రాజీనామా చేసేందుకు దారితీసేలా చేసిందన్నారు. ఈక్రమంలోనే తాను ఏం తప్పు చేశానన్న ఆలోచన వచ్చిందన్నారు. అనేక రోజులు ఆలోచన చేశానని తెలిపారు.“2020లో ప్రిన్సిపల్ సెక్రటరీ(జనరల్ అడ్మినిస్ట్రేషన్)గా పనిచేశా. అప్పట్లో నాకు.. డీజీపీ ఆఫీసు నుంచి ఒక ఫైలు వచ్చింది. దానిలో ఒక విషయం ఉంది. అప్పటి ఏడీజీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కానీ, ఆయనపై పేర్కొన్న అభియోగాలు.. సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం.. భిన్నంగా ఉన్నాయని గుర్తించాను. నిజానికి ఆయన నాకన్నా.. సీనియర్ అధికారి. అయితే.. తప్పదు కాబట్టి.. డీజీపీ కార్యాలయం సిఫారసు చేసింది కాబట్టి.. నేను సంతకం చేయాల్సి వచ్చింది.“అని వివరించారు.“అయితే.. నైతికంగా.. నిజాయితీగా అయితే.. ఏబీవీపై వచ్చిన ఆరోపణలు.. నాపై వస్తే.. అవి ఏమాత్రం ప్రామాణికం కావని నాకు తెలుసు. అందుకే సమాజానికి భిన్నంగా పనిచేయాల్సి వచ్చింది. ఇదే పని ఐఏఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్ విషయంలోనూ జరిగింది. ఈ ఇద్దరి విషయంలోనూ.. నేను చేసిన పనికి వ్యక్తిగతంగానూ..వారికి ఫోన్ చేసి సారీ చెప్పాను. ఇప్పుడు బహిరంగంగా క్షమాపణలు చెబుతున్నాను. “ అన్నారు. ఇద్దరినీ సార్ అని సంబోధించిన ప్రవీణ్ ప్రకాష్.. తనను క్షమించాలని కోరారు.




# కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు



హైదరాబాద్, కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు – నిర్మాణం – నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# తిరుమల శ్రీవారితో వైసిపి చెలగాటం

అమరావతి, వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు అందరూ చూస్తున్నారని తెలిపారు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హర్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హర్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో



రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకన్న స్వామితో పెట్టుకున్నారు కాబట్టే చిత్తుగా ఓడి 11 సీట్లకు పడిపోయారని... ఇలాంటి దుర్మార్గులను ఉరి తీసినా పాపం లేదంట్యూ ÷ర్ అయ్యారు. కలియుగ వెంకన్న స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా ఇంకా తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారన్నారు. ప్రమాదకర రసాయనాలతో తయారైన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత అంటున్న వైసీపీ ముఠా.. అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టు అంశాలపై ఏం సమాధానం ఇస్తారని దేవినేని ఉమా ప్రశ్నించారు.

# దేశంలో వరుసగా వెలుగు చూస్తున్న ఉగ్ర కుట్రలు



హైదరాబాద్: దేశంలో వరుసగా వెలుగు చూస్తున్న ఉగ్ర కుట్రలు యావత్ దేశాన్ని కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ఈ ఏడాది మార్చి నెలలో తెలుగు రాష్ట్రాల్లో పేలుళ్లకు కుట్ర పన్నిన కేసులో హైదరాబాద్‌కు చెందిన సమీర్ అహ్మద్, విజయనగరంవాసి సిరాజ్ ఉర్ రహమాన్లు అరెస్టవడం తెలిసిందే. వీరి వద్ద నుంచి పేలుడు పదార్థాలు జప్తు చేయగా, వీరి వెనుక ఐసిస్ హస్తం ఉన్నట్లు తేలింది. దీని తర్వాత అనంతపురంలో ఐసిస్ ఉగ్రవాది అరెస్ట్, తాజాగా గుజరాత్‌లో నలుగురు ఐసిస్ ఉగ్రవాదులు (హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ సహా) అరెస్ట్ కావడం జరిగింది.

వైద్యులే ఉగ్ర కుట్రలో కీలకం

గుజరాత్‌లో అరెస్టయిన హైదరాబాద్ వైద్యుడు డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్, జనావాస ప్రాంతాలలోని నీళ్ల ట్యాంకుల్లో విషయం కలిపి సామూహికంగా ప్రజలను అంతమొందించాలని కుట్ర పన్నినట్లు వార్తలు వస్తున్నాయి. చైనాలో వైద్య విద్యను అభ్యసించిన ఇతను రాజేంద్రనగర్‌కు చెందిన వాడు. ఈ కుట్ర తర్వాత తాజాగా సోమవారం ఐఎస్ఐ ప్రేరేపిత ఉగ్రవాదుల భారీ కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది అరెస్టవగా, ఇందులో ముగ్గురు వైద్యులు ఉన్నారు. వీరిలో ఒక మహిళా వైద్యురాలు (షహీన్ షహీద్) పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైష్–ఏ–మహమ్మద్ తరపున మహిళా కమాండర్‌గా వ్యవహరిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల నిర్వహణలో ఒక మహిళా వైద్యురాలు కమాండర్‌గా ఉండటం ఇదే తొలిసారి.

ఢిల్లీ పేలుడు, ఆత్మాహుతి దాడి అనుమానం

ఈ ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోటవద్ద కారు బాంబు పేలుడు సంభవించింది. ఈ పేలుడులో 12 మంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ పేలుడుకు ఆత్మాహుతి దాడి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ దాడికి పాల్పడింది జైష్–ఏ–మహమ్మద్‌కు చెందిన ఉగ్రవాది, కశ్మీర్‌లోని పుల్వామా నివాసి అయిన డాక్టర్ ఉమర్ నబీగా అనుమానిస్తున్నారు. గతంలో 2005లో బేగంపేట్‌లోని టాస్క్ ఫోర్స్ కార్యాలయంపై ఆత్మాహుతి దాడి, 2019 ఫిబ్రవరిలో సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై ఆదిల్ దార్ అనే ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత దేశంలో మళ్లీ ఆత్మాహుతి దాడి జరగడం ఇదే తొలిసారి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com